హ్యాపీ బర్త్‌డే సీఎం జగన్ సార్ !


పెదనందిపాడులో కేకును కట్ చేస్తున్న ప్రత్తిపాడు సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్


నంబూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు


గొడవర్రులో కేక్ కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేస్తున్న నాయకులు


వెంగళాయపాలెంలో కేక్ కట్ చేస్తున్న నేతలు


మండల పరిషత్ కార్యాలయంలో వేడుకలు

నియోజకవర్గంలో ఘనంగా సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు

పొన్నూరు: హ్యాపీ బర్త్‌డే సీఎం జగన్ సార్ అంటూ శుభాకాంక్షలు తెలియజేస్తూ సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు గురువారం పొన్నూరులో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్, మహానేత వై.ఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహాలకు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యతో పాటు రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు షేక్ సైపుల్లా, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఎం ఏ. మహమ్మద్, ఏయంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభలో ఎమ్మెల్యే రోశయ్య కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి చేశారని తెలిపారు. వెనుకబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని దేశంలోని అనేక రాష్ట్రాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. టీడీపీ హయాంలో చేయలేని అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేస్తుంటే ఓర్వలేక ఆ పార్టీ నాయకులు దుష్ప్రచారాలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్న సీఎం జగనన్నను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రోశయ్య కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భవనం పద్మలీల, జెడ్పీటీసీ కర్లపూడి రమేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషులు, రాష్ట్ర ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణరావు, వ్యవసాయ సలహామండలి సభ్యులు బి. రంగారావు, నాయకులు షేక్. జానీ బాషా, వట్టిప్రోలు రంగారావు, అంబటి వెంకటేశ్వర్లు, ఎందేటి వెంకట సుబ్బయ్య, షేక్ మాము, మల్లెల రాజు, షేక్ సుభాని, మాజీ కౌన్సిలర్ షర్మిల పాల్గొన్నారు.

పెదకాకానిలో..

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కత్తిరించి పంచిపెట్టారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని కొనియాడారు. నంబూరులో జరిగిన వేడుకల్లో పీఏసీఎస్ చైర్‌పర్సన్ భీమవరపు కోటిరెడ్డి, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నల అవినాష్‌రెడ్డి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ సయ్యద్ సుభాని పాల్గొన్నారు. కేక్ కత్తిరించి పంచిపెట్టారు.

చేబ్రోలులో...

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని చేబ్రోలులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ కుర్రా పాములు, పార్టీ మండల అధ్యక్షుడు షేక్ పెద్ద మస్తాన్ వలి, వైఎస్సార్ సీపీ నాయకులు కొక్కిలిగడ్డ కిరణ్ కుమార్, కాసు ఈశ్వరరెడ్డి, మగ్బుల్, దాసరి రత్నం రాజు, వీరాంజనేయ రెడ్డి, ముత్తేశ్వరరావు, పోతురాజు, చౌడయ్య, అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గొడవర్రులో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు స్థానిక సెంటర్‌లో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. పార్టీ నాయకులు తోట వీరభద్రయ్య, డి.చంద్రశేఖరరెడ్డి, బొమ్మా రాము, కె. రాంబాబు, బి. వీరయ్య పాల్గొన్నారు. మండల పరిధిలోని వేజండ్ల, శలపాడు, మంచాల, చేబ్రోలు, వడ్లమూడి, తోట్లపాలెం, శేకూరు తదితర గ్రామాల్లో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.

గుంటూరు రూరల్‌లో..

పేదల పాలిటి పెన్నిధి, వారి ఆర్థికాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మహానాయకుడు జగనేత జగనన్న అని 26వ డివిజన్ కార్పొరేటర్ శ్యామల వెంకట రమణాదేవి తెలిపారు. చౌడవరంలోని సీఆర్ నగర్‌లో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్యామల బ్రహ్మారెడ్డి, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులున్నారు.

■ ప్రజల్ని ఆదుకుని వారికి ఎల్లప్పుడూ అండగా ఉండే నాయకుడు మన జగనన్న అని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొలకలూరి కోటేశ్వరరావు తెలిపారు. వెంగళాయపాలెం కోళ్ల ఫారాల సెంటర్‌లో గురువారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, కొకలూరి యూత్ పాల్గొన్నారు.

■ ప్రజా సంక్షేమం కోసం తండ్రి ఒక అడుగు ముందుకు వేస్తే తాను రెండడుగులు ముందుకు వేసి పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధికి కృషి చేసిన మహానాయకుడు మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ సభ్యుడు తుమ్మల సుబ్బారావు, ఎంపీపీ ఇంటూరి పద్మావతి తెలిపారు. నగరంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఎన్నడూ కనీవిని ఎరుగని రీతిలో సంక్షేమ పథకాల్ని అందించి చరిత్ర సృష్టించిన నేత జగనన్న అని కొనియాడారు. ఎంపీపీ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర చరిత్రలో అమ్మ కడుపులోని బిడ్డనుంచి ఆశీర్వదించే అవ్వాతాతల వరకూ సంక్షేమ పథకాల్ని అందించిన మనసున్న నాయకుడు మన జగనన్న అని తెలిపారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ దగ్గుల మల్లికార్జునరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు కరీముల్లా, సర్పంచ్ ఎదురుపాక వెంకట్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు దాసరి నాగరాజు, కె. వెంకటరావు, టి. నాగేశ్వరరావు, ఆర్. శివబ్రహ్మం, డి. శ్రీనివాసరెడ్డి, బుజ్జమ్మ, నరేష్ పాల్గొన్నారు.


చేబ్రోలు పార్టీ కార్యాలయంలో వేడుకలు


కేక్ కట్ చేస్తున్న ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి బలసాని కిరణ్‌కుమార్, పార్టీ నాయకులు

సంక్షేమ సారథి వై.ఎస్. జగన్

- ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి బలసాని కిరణ్‌కుమార్
- అట్టహాసంగా వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రత్తిపాడు: సంక్షేమ సారథి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి అని ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి బలసాని కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడులో గురువారం సాయంత్రం అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాడు ఇన్‌చార్జి బలసాని కిరణ్‌కుమార్ తొలుత పాతమల్లాయపాలెం సెంటరులో మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జగన్ జన్మదిన కేక్‌ను పార్టీ నాయకులతో కలసి కట్ చేశారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా చిరునవ్వులు చిందిస్తున్న జగన్‌మోహన్ రెడ్డి నిండునూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు గుజ్జుల శివారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ వేలూరి లక్ష్మారెడ్డి, ప్రత్తిపాడు ఉప సర్పంచ్ బాపతు వెంకటేశ్వరరెడ్డి, కొత్తమల్లాయపాలెం సర్పంచ్ కుందూరి లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులు దాసరి చెంచురామారావు, కాసు రాజశేఖర్‌రెడ్డి, బాషా, పి. వెంకటసుబ్బయ్య, అనిల్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం

కాకుమాను: మండలంలోని గ్రామాల్లో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి, జననేత వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాకుమానులో పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ స్థాపించినప్పటి నుంచి నేటి వరకు రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఆయనకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు , జెడ్పీటీసీ సభ్యురాలు ముజావర్ షేక్ గుల్జార్ బేగం, మండల ఉపాధ్యక్షుడు పెదపూడి కపిల్, సర్పంచ్ శివకుమారి, పార్టీ జిల్లా కార్యదర్శి ముజావర్ షేక్ అసదుల్లా, ఎంపీటీసీ సభ్యుడు కానుగుల పరమేశ్వరరావు, కాకుమాను సొసైటీ అధ్యక్షుడు కోంద్రు అప్పారావు, కొండపాటూరు సుబ్బారావు, పెద్ది మురళి, కోంద్రు హైమారావు, నన్నపనేని కిశోర్ బాబు, బ్రహ్మజీ పాల్గొన్నారు.

పెదనందిపాడు వేడుకలు

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహనరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక మండల పార్టీ కార్యాలయం వద్ద, రావిపాడు, వరగాని, గొరిజవోలుగుంటపాలెం, అన్నవరం గ్రామాల్లో గురువారం రాత్రి ప్రత్తిపాడు నియోజవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ కేకు కట్ చేశారు. ముందుగా నాగులపాడు పుట్ట వద్ద ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ షేక్ ఖాశింపీరా, పెదనందిపాడు, రావిపాడు, అన్నవరం, జీజీపాలెం సర్పంచులు దాసరి పద్మారావు, మొవ్వా శ్రీదేవి, జొన్నలగడ్డ దానమ్మ, వజ్రాల కోటిరెడ్డి, అన్నపత్రు, పెదనందిపాడు-1 ఎంపీటీసీలు కల్లూరి నాగేశ్వరరావు, మేడిద మాలతి, ఉప సర్పంచ్ దివ్వి రాంబాబు, ఏబీపాలెం సొసైటీ అధ్యక్షుడు కె.భూషయ్య, ప్రత్తిపాడు మార్కెట్ యార్డు డైరెక్టర్ కొండా కృష్ణారెడ్డి, పాటిబండ్ల రాంబాబు, బండి వెంకటశివరావు, కాపు శ్రీనివాసరావు, కట్టా శ్రీధర్, కారుమూరి పుష్పరాజ్, అల్లడి వెంకటేశ్వర్లు, యశోదరావు, గేరా గణేష్, మొవ్వా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

గుంటూరు రూరల్: జొన్నలగడ్డ నుంచి ఏటుకూరు బైపాస్ వరకు శుక్రవారం ఉదయం 9 గంటలకు భారీ బైక్, కార్ల ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ తెలిపారు. అనంతరం 11 గంటలకు ప్రత్తిపాడు నియోజకవర్గం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం ఉంటుందని పేర్కొన్నారు.

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య
- సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకునేందుకే విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

పెదకాకాని: విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చిన ఘనత సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య పేర్కొన్నారు.ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్ని పురస్కరించుకుని గురువారం పెదకాకాని జెడ్పీ హైస్కూలులో విద్యార్థులతో కలసి కేక్ కట్ చేశారు. అనంతరం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య మాట్లాడుతూ 8వ తరగతి నుంచే విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం జి. శాంతి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ల జ్యోతి, గ్రామ సర్పంచి గోళ్ల స్వరూపరాణి, ఎంపీడీవో బి.వి. మల్లేశ్వరరావు, ఎంఈవో డి. బలిరాం , శివాలయం చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, ఎంపీటీసీ సభ్యులు షేక్ గుల్జార్, షేక్ షహనాజ్, మాతంగి నిర్మల, మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్ జాకీర్‌హుస్సేన్, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ భీమవరపు విజయలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు చాగంటి మురళీమోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు గోళ్ల శ్యాంము ఖర్జీ బాబు, బందెల ఉదయ్‌శంకర్, కొంకి రామారావు, కారంకి వెంకటేశ్వరావు పాల్గొన్నారు.


పొన్నూరులో ట్యాబ్‌లు పొందిన విద్యార్థులతో ఎమ్మెల్యే రోశయ్య, నాయకులు

పేద విద్యార్థులకు ఉన్నత చదువులు

పొన్నూరు: పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పేర్కొన్నారు. పట్టణంలోని ఆలపాటి సుబ్బారాయుడు బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ఆయన బైజూస్ ట్యాబ్‌ల పంపిణీ చేశారు. ముందుగా విద్యార్థులు బర్త్‌డే కేక్ కట్ చేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని 15 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 666 మంది విద్యార్థులకు గాను గురువారం 270 ట్యాబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భవనం పద్మలీల, జెడ్పీటీసీ సభ్యుడు కర్లపూడి రమేష్, రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యుడు షేక్ సైపుల్లా, ఏయంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణరావు, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బొద్దులూరి రంగారావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ. మహమ్మద్, మండల విద్యాశాఖ అధికారులు, హెచ్ ఎంలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాకుమానులో..

విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యశిస్తున్న ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానాల్లో ఉంచడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యురాలు ముజావర్ షేక్ గుల్జార్ బేగం అన్నారు.మండలంలోని కొండపాటూరు హైస్కూలులో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుల్జార్ బేగం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు, సర్పంచ్ సుజాత, ఎంఈవోలు కె.ఎఫ్.కెనడీ, విజయ్ భాస్కర్, హెచ్‌ఎం శీలం అంకారావు పాల్గొన్నారు.

విజ్ఞాన్‌లో సెమీ క్రిస్మస్ సందడి

చేబ్రోలు: సమాజంలో అన్ని సమస్యల్ని డబ్బు పరిష్కరించలేదని.. ప్రేమతో అన్ని సమస్యలను తీర్చవచ్చని స్టూడెంట్ కౌన్సిలర్, మోటివేషనల్ స్పీకర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులంతా జీవితంలో ఎదురయ్యే సమస్యలతో పాటు నిజాలనేవి కఠినంగా ఉన్నా సరే వాటిని ఎదుర్కోవడానికి మానసికంగా సిద్ధపడాలని సూచించారు. ప్రతి వ్యక్తి జీవితంలో కష్టసుఖాలనేవి సాధారణమని, జీవితంలో చీకటి తర్వాత వెలుగులు కూడా వస్తాయని తెలియజేశారు. జీవితంలో దేవుడు ఎప్పుడూ తోడుగా ఉంటాడని, మిమ్మల్ని సమున్నత స్థానాలకు తీసుకెళ్తాడని చెప్పారు. ఏసుక్రీస్తు బోధనలు వర్తమాన సమాజానికి మార్గదర్శకాలని తెలిపారు. సత్యం, ధర్మం, శాంతి, సహనం అనే ఆయుధాలను ఆయన ప్రపంచానికి అందించారని చెప్పారు. ధర్మం కోసం అడుగులు వేసే ఎవరైనా సత్యాన్ని నిర్భయంగా ప్రకటిస్తారనేది క్రీస్తు జీవితం ద్వారా మనకు తెలుస్తుందని వివరించారు. సత్యాన్ని మానవాళికి ప్రకటించడంతో శాంతి, సహనాలను ప్రభువు ఎప్పుడూ విడిచిపెట్టలేదని చెప్పారు. అనంతరం విద్యార్థులు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఆలపించిన క్రిస్మస్ గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ చాన్స్లర్ పి.నాగభూషణ్, డీన్లు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

వీవీఐటీలో సందడిగా యువజనోత్సవం ప్రారంభం

పెదకాకాని: భిన్నత్వంలో ఏకత్వం ప్రతిబింబించేలా యువజనోత్సవంలో పాల్గొన్న విద్యార్థులంతా సంతోషంగా గడపాలని కేహెచ్‌ఐటీ చైర్మన్ కె. మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని నంబూరు వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో గురువారం జాతీయ స్థాయి యువజనోత్సవం వివా వీవీఐటీ 2023-24 వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అధ్యక్షత వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విట్ ఆంధ్రప్రదేశ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటారెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు విద్యేతర అంశాలలో పాల్గొనడం ద్వారా జీవితంలో ఉన్నత స్థాయిని అందుకోగలరని తెలిపారు. కళాశాల చైర్మన్ విద్యాసాగర్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో విద్యార్థులు ఆహ్లాదకరంగా పాల్గొనాలని కోరారు. వేడుకల్ని పురస్కరించుకుని యూనిటీ ఇన్ డైవర్సిటీ ప్రతిబింబించేలా కళాశాల ప్రాంగణం మొత్తం త్రివర్ణ పతకాలు, చార్మినార్, తాజ్‌మహల్, దేవాలయాల ఆకృతులతో తీర్చిదిద్దారు.సాంస్కృతిక, సాంకేతిక, క్రీడా మూడు విభాగాల నుంచి 90 అంశాల్లో పోటీలు నిర్వహించగా వివిధ కళాశాలల చెందిన 4500 మంది పాల్గొన్నారు. తొలిరోజు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మల్లికార్జునరెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్ డాక్టర్ కె. గిరిబాబు, డీన్ ఆప్ అడ్మిన్ డాక్టర్ ఎస్. కుమార స్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు జగనన్న

గుంటూరు రూరల్: అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు జగనన్న అని అర్బన్ క్లస్టర్ కన్వీనర్ బండారు శ్రీనివాసరావు తెలిపారు. 48వ డివిజన్ రెడ్డిపాలెంలో 204 సచివాలయం పరిధిలో గురువారం డివిజన్ కన్వీనర్ ఎల్. మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే ? అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల పట్టికను ప్రారంభించారు. కార్యక్రమంలో 46వ డివిజన్ కన్వీనర్ ఆరిక శ్రీనివాసరెడ్డి, రామభక్తరెడ్డి, దారాహేమ ప్రసాద్, వీరీష, చిన్న, కోటయ్య పాల్గొన్నారు.